నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం సెప్టెంబర్ 2 2023 www.navatelangana.com



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం...

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చెన్నవేల్లి గ్రామ పంచాయతీలో అబ్దుల్ రాజాక్(55) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలుపాగా వెంటనే స్పందించి సంతాపాన్ని ప్రకటించి, అంత్యక్రియలకు 5000/- రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ గౌరవ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, బాలు, సమద్, ఖాజా, రాజాక్, పారుశరాములు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ- మహమ్మదాబాద్

రాష్ట్రంలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్ లకు ఇవ్వకపోవడంతో ఉమ్మడి గండీడ్ మండల మాజీ ఎంపీపీ అలివేలు,అనురాధ శుక్రవారం తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల ముదిరాజ్ జనాభా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని లెక్కచేయకుండా ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన 105 ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలోముదిరాజ్ వర్గానికి ఒక్క సీటు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్తు 'కోతలు '

ఒక వైపు విద్యుత్ కోతలు మరోవైపు నిలిచిన వర్షాలు పాలమూరు రతాంగాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఇప్పటి వరకూ 24 గంటలు విద్యుత్ సరఫరా జరిగేది. ఇప్పుడు సరఫరా 18 గంటలకు పడిపోయింది. బోరు బావుల ద్వారా సాగు చేద్దామన్నా...విద్యుత్ కోతలు మొదలయ్యాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో లక్షలాది ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీరు సైతం పూర్తి స్థాయిలో రావడం లేదు. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- 24 గంటల విద్యుత్ సరఫరా ఏదీ?
- వర్షం లేక రైతు ఆగం
- లక్షల ఎకరాలయ ఆయకట్టు ప్రశ్నార్థకం
- రిజర్వాయర్లలోనూ.. ఆశించిన స్థాయిలో నిల్వలు కరువు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జిల్లాలో ఎక్కువ శాతం వర్షం నీటిపై ఆధార పడి పంటలు సాగు చేస్తారు.అయితే ఈ ఏడాది ఖరీఫ్‌కు అనావృష్టి వల్ల పంటలు ఎండు దశకు చేరు కున్నాయి. ఈదశలో సాగును కాపాడుకోవడానికి రైతులు బోరుబావుల ద్వారా నీటిని మల్లించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తామంటున్న 24 గంటల విద్యుత్ 16 గంటలకు తగ్గించింది. అది కూడా నాణ్యతగా లేకపోవడం వల్ల బోరు మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలీపోతున్నాయి. ఉమ్మడి జిల్లాలో విద్యుత్ వినియోగం పెరిగింది. పోయిన ఖరీఫ్‌లో 20 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఉండేది. ఈ ఏడాది 25 మిలియన్ యూనిట్ల వాడకం పెరిగింది. పెరిగిన వాడకానికి అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయక పోవడమే కారణం. అంతేకాక 24 గంటల నుంచి 18 గంటలకు సరఫరా తగ్గించడం వల్ల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలున్నాయి. సాయం కాలం 4.30 నుంచి రాత్రి 12గంటల వరకు త్రీ ఫేజ్ విద్యుత్‌ను నిలిపేశారు. దీంతో విద్యుత్ ఆధారంగా సాగయే ప్రంటల మీద తీవ్ర ప్రభావం పడే అవకాశాలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 15 వేల బోరు బావులున్నాయి. ఐదు వేల బోరు బావులు డ్రై అయ్యాయి. ఉన్న బోరుబావుల ద్వారా సాగు నీటిని అందించే పరిస్థితులు లేవు.

వర్షం లేక కాల్వలు పారక ..

ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలేవ్వు.ఎన్నడూ లేనంతగా రిజర్వాయర్లలో నీటి మట్టం పడిపోయింది. దీంతో ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించే స్థితి లేదు.ఉన్న కొద్ది నీటి మట్టాలను ఇప్పటికే తోడేశారు. పదేళ్ల కాలంలో ఇంత దారుణంగా నీటి మట్టాలు పడిపోవడం ఇదే మొదటి సారి. శ్రీశైలం రిజర్వాయరు ద్వారా సాగు నీరు ఇచ్చే కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందేది. ఇక నుంచి వరదలొచ్చి ప్రాజెక్టుల్లోకి నీళ్ల రాకపోతే మునుముందు ఖరీఫ్‌కు గడ్డుపరిస్థితులు నెలకొనే అవకాశాలున్నాయి. కోయిల్‌సాగర్, బీమా, నెట్టెంపాడు, జూరాల పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయి. వర్షం లేకుంటే ఖరీఫ్ దిగుబడులు భారీగా తగ్గి ఆహార కొరత ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలి.

జిల్లాలో అధిక శాతం వర్షాధారం మీద ఆధారపడి పంటలను సాగు చేస్తారు. ఇప్పుడు వర్షాలు లేక బోరుబావుల ద్వారా సాగునీటి వాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తామన్న 24 గంటల కరెంటు ఇవ్వడం లేదు. 16 గంటలకు మించి ఇవ్వకపోవడం వల్ల మెట్టపంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం 24 గంటల విద్యుత్‌ను నాణ్యమైనదిగా ఇచ్చి పంట పొలాలు కాపాడాలని కోరుతున్నాం.

శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

పీక్‌లోడ్ సమయంలో 24 గంటలు ఇవ్వలేకపోతున్నాం.

సాయంకాలం విద్యుత్ వినియోగం అధికంగా ఉంటంది. అందుకే సాయంకాలం 7గంటలు సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరా ఇస్తున్నాం. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతి రోజు రూ. 60 కోట్లు పెట్టి విద్యుత్‌ను కొనుగోలు చేసినా...సరిపోవడం లేదు. అందుకే తప్పనిస్థితిలో కోతలు పెట్టాల్సి వస్తోంది.

నరెంధర్‌కుమార్, డీఇ, వనపర్తి జిల్లా

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకై లాంగ్ మార్చ్ నిర్వహించినట్లు మహబూబ్ నగర్ డీఎస్పీ మహేష్ అన్నారు. జిల్లా ఎస్పీ కే నరసింహ ఆదేశాల మేరకు శుక్రవారం 1 టౌన్ , 2 టౌన్ పోలీస్ స్టేషన్ల పరిది లో రాబోయే ఎలక్షన్స్, గణేష్ పండుగల సందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ , 1 టౌన్ , 2 టౌన్ పట్టన పోలీసులతో ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించామని తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ తెలంగాణ చేరస్తా నుండి ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్, అశోక్ టాకీస్ చౌరస్తా, క్లాక్ టవర్ చౌరస్తా, రామమందిర చౌరస్తా మీదుగా 1 టౌన్ పోలీస్ స్టేషన్ వరకు పోలీసు ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా శాంతి భద్రతలు పరిరక్షించడానికి, రాబోయే ఎలక్షన్స్, వివిధ పండుగలను గణేష్, మిలాద్ ఉన్ నబి పురస్కరించుకొని టౌన్ నందు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత పై భరోసా కల్పించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. శాంతిభద్రతలు కాపాడటానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామని, ప్రజలు, ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.1,2 టౌన్ పోలీస్ సిబ్బందితో పాటు ఫోర్స్ 70 మంది మొత్తం 100 మంది ఈ ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ యాదవ్, 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ సైదులు, ఫోర్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎమ్స్ లను విస్మరిస్తే పుట్టగతులుండవ్ : ఏఐటీయూ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

సేవలందిస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్ములను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ తీవ్రంగా హెచ్చరించారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టీటీడి కళ్యాణ మండపం నుంచి సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ రెండో ఏఎన్ఎంలు పట్టణంలో వ్యాపార సముదాయాలు, ప్రజల దగ్గరకు వెళ్లి మద్దతు కోరుతూ భిక్షాటన కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారానికై చొరవ తీసుకోకుండా మహిళలు అని కూడా కనికరం లేకుండా అధికారులతో షోకాజ్ నోటీసులు అందిస్తూ, తీవ్రమైన వేధింపులకు భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని ధ్వజమెత్తారు. నిత్యం ప్రభుత్వం ఆదేశించే టార్గెట్లను పూర్తి చేసేందుకు తమ వ్యక్తిగత జీవితాన్ని మొత్తం వదులుకొని ప్రజా ఆరోగ్యానికి అంకితమై పని చేస్తున్నారని అన్నారు. కావున ప్రభుత్వం మానవత దృక్పథంతో తక్షణమే సెకండ్ ఏఎన్ఎంలను పెర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు రేణుక, అన్నపూర్ణ, ఎల్లమ్మ ,కలమ్మ, పద్మావతి, చంద్రకళ, భాగ్యరెడ్డి, నరసమ్మ, పద్మజ,చెన్నమ్మ, నాగలక్ష్మి, మంజుల,అలివేల, ఫాతిమా బేగం పాల్గొన్నారు.

ఆజాదిక అమృత్ మహోత్సవంను విజయవంతం చేయండి

- మాజీ మంత్రి పి చంద్రశేఖర్



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని గుడిమల్కాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆజాద్ ఇక అమృత్ మహోత్సవ ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పి చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు ప్రతి గ్రామం నుండి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత్ మహోత్సవ వాటిక నిర్మాణం కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య, నాయకులు కొండ బుచ్చిరెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ వెంకట్రావు ,చెన్నప్ప సుధాకర్ రెడ్డి, కేశవులు హనుమంత్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని రుసుంపల్లి,జక్లపల్లి గ్రామాలలో శనివారం గొర్రెల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి హజరకానున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం వరగిరిపల్లి చంద్రయన్ గుట్టపై ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామిని దర్శించుకుంటారని తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేస్తున్న నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారని పెర్కొన్నారు. ,కావున ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల్లోని ప్రజలు కార్యకర్తలు,లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఖాళీగా ఉన్న 24 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- బీఈడీ అభ్యర్థులపై పోలీసుల లాఠీచార్జి దారుణం
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి , టి నాగరాజు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 24 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి టి నాగరాజు డిమాండ్ చేశారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న డీఎడ్, బీఎడ్ అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో 2 రోజుల పాటు రూరల్ సమీపంలో ఉన్న అరుంధతి ఫంక్షనల్ లో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తునమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 24 వేల టీచర్ పోస్టులు తెలుగు మీడియం పాఠశాలలో, మరో 20 వేల పోస్టులు ఇంగ్లీషు మీడియం పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వం కేవలం 5089 పోస్టులను మాత్రమే ఖాళీగా ఉన్నాయన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించడం నిరుద్యోగ విద్యార్థి, యువకులను మరొకసారి మోసం చేయడమే. ఇప్పటికే పేద విద్యార్థులు అప్పులు చేసి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ లు తీసుకొని నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ఇది తీవ్ర ఆవేదనని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గత అసెంబ్లీ సమావేశాలలో 13500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు.కానీ అన్ని పోస్టులను క్రమేణా కుదించి కేవలం 5089 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం వారిని మోసగించడమే.ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారమైనా 13500 పోస్టులను భర్తీ చేయాలని అడిగితే అభ్యర్థులపై పోలిసులతో లాఠీచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గాయాలు పాలు చేసి రక్తం వచ్చేలా అభ్యర్థులను పోలీసులు కొట్టారు. అదే విధంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ న్యాయవాది కళాశాల, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కొరకై పోటరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే ప్రశాంత్, శంకర్ ,వీరభద్రం ,సహాయ కార్యదర్శి పూజ ,రజనీకాంత్ మిశ్రీన్ , రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ప్రధాన రోడ్డు పై అడ్డముగా ఉన్నటువంటి కరెంటు లైన్లు మార్చడం, స్తంభాలు పాతడము వంటి పనుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టీఎస్ ఎస్పీడీసీఎల్ వనపర్తి టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ తులసి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 కె.వి లైన్ , ఎల్ టి లైన్ కు ఉన్నటువంటి గృహ, వ్యాపార, పరిశ్రమల వైర్లను కొత్తగా లాగిన వైర్ లకు కలపడం లాంటి పనులు చేపడతామని తెలిపారు. ఫరీద్ రైస్ మిల్ నుండి చౌసేశ్వరి టెంపుల్ వరకు పనులు చెప్పడాతామ తె లిపారు. అందువలన పానగల్ రోడ్,చౌదేశ్వరి టెంపుల్ సైడ్, స్మశాన వాటిక, పీర్లగుట్ట ఏరియా లో విద్యుత్ సరఫరాలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కనుక ఆయా ఏరియాలోని గృహ వ్యాపార మరియు పరిశ్రమలకు సంబంధించిన వినియోగదారులు సహకరించవ లసినదిగా ఆమె కోరారు.

బంగారు తెలంగాణ దిశగా అడుగులు

- సంక్షేమ పథకాలలో అగ్రగామి
- రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించడం ఖాయం
- విద్య వైద్యం ఉపాధిలో ముందడుగు
- మాజీ మంత్రి ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి జడ్చర్ల



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నీళ్ల నిధులు నియామకాలు విద్య వైద్యం సంక్షేమ రంగాలలో తెలంగాణ రాష్ట్రం వడివడిగా అడుగులు వేస్తోంది. దేశంలోనే కొత్తగా ఏర్పడిన తెలంగాణ అభివృద్ధిలో అగ్రగానిగా నిలిచింది. వ్యవసాయం ఉచిత విద్యుత్తు రుణమాఫీ వంటి చారిత్రాత్మక పథకాలతో ప్రపంచ దేశాలనే ఆకర్షిస్తోంది. బడుగు బలహీన వర్గాల వారికి పెద్ద పీట వేస్తున్న బీఆర్ఎస్ తెలంగాణలో మరోసారి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని మాజీ మంత్రి ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి దీమా వ్యక్తం చేశారు. నవతెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా ఆయన పత్రిక ప్రతినిధి బృందంతో ప్రత్యేకంగా మాట్లాడారు.

వ్యవసాయం : తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మహబూబ్‌నగర్ లాంటి వలసల జిల్లాలో వ్యవసాయం బాగా దెబ్బతిన్నది. 90శాతం రైతులు వర్షాధారం మీదనే సాగు చేసేవారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసుకున్నాం. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభ దశకు చేర్చాం. మరో రెండు మూడు రోజుల్లో సాగునీటిని వదిలి అవకాశాలు ఉన్నాయి. కోయిల్ సాగర్ జూరాల కేఎల్ఐ బీమా ఇప్పటికే 8 లక్షలు ఎకరాలు సాగునీరందిస్తున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెత్తకు మించి వరి ధాన్యం దిగుబడి వస్తోంది. ధాన్యం నిలువకు గోదాములు నూర్పడానికి కల్లాలు ఎగుమతికి ఆహార సంస్థకు చెందిన ఎఫ్సీఐ ఉన్నాయి. పత్తి కంది మొక్కజొన్న వేరుశనగ వంటి పంటలకు రైతులు ప్రాధాన్యతిస్తున్నారు. గిట్టుబాటు ధరతో రైతులు ఎక్కడ ఇబ్బంది లేకుండా మద్దతు ధర చెల్లిస్తున్నాము.



రుణమాఫీ భీమా : రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు లక్షల వరకు రుణమాఫీ చేశాం. 2014లో ప్రకటించిన రుణమాఫీని నాలుగు దఫాలుగా పూర్తి చేశాం. 2018లో ప్రకటించిన రుణమాఫీ ఇప్పుడు పూర్తి స్థాయిలో అమలు చేయబోతున్నాం. రుణ విముక్తులను చేయడమే లక్ష్యంగా రైతులకు అనేక పథకాలు వర్తింప చేస్తున్నాం. చిన్న సన్నకారు రైతులు రుణమాఫీ ద్వారా లబ్ది పొందుతున్నారు. ఎవరైనా రైతులు అకాలంగా మరణిస్తే వారి కుటుం బాలు రోడ్డున పడకుండా బీమా పథకంతో ఐదు లక్షల రూపాయలు అంద´జేస్తున్నాం. దీంతో రైతులకు రుణభారం లేకపోవడమేగాక బతుకు పై భరోసా కలిగి ఆత్మహత్యలకు దూరంగా ఉంటున్నారు.

ఉచిత విద్యుత్తు : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రైతాంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నాం. ముఖ్యంగా నాణ్యమైన విద్యుత్తు 24 గంటలు అందజేయడం ద్వారా రైతులకు భారం తగ్గింది. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లు సబ్‌స్టేషన్లు కాలిపోయిన రైతుల నుండే రిపేరు కోసం డబ్బులను వసూలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఉచిత విద్యుత్తు కేవలం వ్యవసాయదారులకే కాదు నాయి బ్రాహ్మణులు చాకలి వృత్తిదారులకు ఇస్తున్నాం. ఎస్సీ ఎస్టీలకు గృహ వినియోగదారులకు వందలోపు యూనిట్లు విని యోగించుకునే వారికి ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నాం.

విద్య -ఉపాధి : రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్య ఉపాధిలో మనం ముందు వరసలో ఉన్నాం. మండలానికి గురుకులం కస్తూర్బాలు ఏర్పాటు చేసుకున్నాం. ప్రాథమిక దశ నుండే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాం. నాణ్యమైన విద్య అందించి పోటీపరీక్షలకు సిద్ధపడేలా విద్యార్థులను తయారు చేస్తున్నాం. డీఎస్సీ తో పాటు పి పి ఎస్ సి వంటి నోటిఫికేషన్లు వేశాం. సాంకేతికపరమైన ఎలాంటి చిక్కులు రాకుంటే ఉద్యోగ అవకాశాల కల త్వరలోనే నెరవేరుతుంది. ఎస్సై పోలీస్ నియామకలతో పాటు అనేక ప్రభుత్వరంగ సంస్థల లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నాం.

తాగు సాగునీరు : ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సాగు తాగు నీరు పై ప్రత్యేక దృష్టి సారించాం. జిల్లాలో ప్రతి వ్యక్తికి ప్రతిరోజు 100 లీటర్లకు పైగా తాగునీరు అందిస్తున్నాం. స్వచ్ఛమైన తాగునీరు అందడం వల్ల అనేక రోగాలకు జిల్లా ప్రజలు దూరంగా ఉంటున్నారు. గతంలో మహిళలు తాగు నీటి కోసం రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. తాగునీరు సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. ఇప్పటికే ప్రయోగాత్మకంగా చారగొండ గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి దళిత బంధు అందజేశాం. బీసీ మైనార్టీ బంద్ సైతం ఇవ్వబోతున్న ము. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న బీసీలకు లక్ష రూపు రుణం దళితులకు 10 లక్షలు ఇచ్చి ఉపాధి కలిగేల చర్యలు తీసుకుంటున్నాం.

సంక్షేమ పథకాలు : పింఛన్లు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ వంటివి అందజేస్తున్నము. 57 ఏళ్ల పైబడిన వృద్ధులకు 3000 ఒంటరి మహిళలకు 3000 వికలాంగులకు 4000 చొప్పున ప్రతినెల అందజేస్తున్నాం. భూ పంపిణీ పూర్తి చేయడమే గాక ధరణి వంటి పథకాలు తీసుకొచ్చి రెవెన్యూ వ్యవస్థనే ప్రక్షాళన చేశాం. ఇంకా మునుముందు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణను అగ్ర భాగాన నిలబెడతాం.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం 02 సెప్టెంబర్ 2023 | www.navatelanaga.com

నిరంజన్ రెడ్డి ఫిలిం డాక్యుమెంటరీ



నవ తెలంగాణ-రేవల్లి

కొంకలపల్లి గ్రామంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల ఫిలిం డాక్యుమెంటరీ చిత్రం రాత్రి ప్రజలకి చూపించారు. ఫిలిం చూసిన గ్రామస్తులు తాను చేసిన కార్యక్రమాలు నిజమేనని, ఎంత కష్టం వచ్చినా వనపర్తి ప్రజల కోసం పోరాడిన వ్యక్తి ఇప్పటివరకు చూడలేదన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఏ ఎమ్మెల్యే వల్ల వనపర్తి జిల్లాకు సరిగా నిధులు రాలేదన్నారు. పనులు కాలేదు, కానీ నిరంజన్ రెడ్డి వల్ల అయిందన్నారు., జెడ్పిటిసి భీమయ్య మాట్లాడుతూ మళ్లీ వనపర్తి నియోజకవర్గం నిరంజన్ రెడ్డి రావాలంటే గ్రామస్తుల యొక్క ఆశీస్సులు ఉంటే తప్పకుండా ఆయనే గెలుస్తాడని మీ కోరికలు నెరవేరుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సేనాపతి, కుంకలపల్లి సర్పంచ్ జగదీష్, ఏఈ శ్రీశైలం, టిఆర్ఎస్ నాయకులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పేను ప్రమాదం

నవ తెలంగాణ -రేవల్లి



రేవల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపం దగ్గర. రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభం, కురిసన వర్షానికి విద్యుత్ " ఆర్తు రావడంతో " రెండు గొర్రెలు పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గొర్ల మందను కొంకలపల్లి గ్రామం వైపు మేతకు తీసుకవెళ్తుండగా, దారిలో రోడ్డు పక్కన ఉన్న స్తంభానికి ఒక గొర్రె తర్వాత మరో గొర్రె పోయి తగిలింది. దీంతో కరెంట్ షాక్ తో కొట్టుకుంటున్న గొర్రెలను చూసి, కాపాడేందుకు కాపరి వెళుతుండగా, అక్కడే ఉన్న ఏఎస్ఐ మల్లయ్య అతని ఆపి, ఎలక్ట్రికల్ (ఏఈ) శ్రీశైలంకి ఫోన్ చేశారు. వెంటనే విద్యుత్ ఆఫ్ చేసి ఘటన స్థలానికి చేరుకొని ఏఈ శ్రీశైలం దగ్గర ఉండి పనులను పర్యవేక్షించారు.

రేవల్లి : నాగపూర్ గ్రామం పట్టణ పరిధిలోని పంట పొలంలో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా పొంచి ఉన్నాయి. పొలంలో గత కొన్ని రోజులుగా హై టెన్షన్ విద్యుత్ తీగలు వేలాడుతు ఉన్నాయి. కురిసిన భారీ వర్షాలకు ఒక విద్యుత్ స్తంభం వరిగి నేలపైకి ఎదురు చూస్తుంది. రైతు తన పొలంలో పంట పండించాలనుకున్న విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడంతో, ఎక్కడ చేతికి తగులుతాయని, మరోవైపు పాత విద్యుత్ స్తంభం విరిగి నేలపై పడేలా ఉండడంతో, ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నామని అన్నారు.

ఓటింగ్ యంత్రాల పై ఓటర్లకు అవగాహన



నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ప్రజలను సిద్ధం చేసే విధానం లో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వీవీ ఫాట్ లతో సహా ఓటర్లకు ఓటు వేసే విధానాన్ని ఎన్నికల అధికారి అయినటువంటి నాయబ్ తహసిల్దార్ గడ్డం శివకుమార్ ఓటర్లకు అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా ఎన్నికల ప్రాధాన్యత , ఓటు హక్కు యొక్క విలువ గురించి కల చేత బృందం చే ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలరాజు, కరోబార్ సుగుణబ్రహ్మం, అంగన్వాడీ టీచర్లు, పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లభ్ నగర్ 33 వార్డులో 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటరు నమోదు చేయుట కొరకు వార్డులోని యువతీ యువకులకు నమోదు పత్రాలు అందిస్తూ ఓటు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి మార్కెట్ చైర్మన్ పల్సర్ రమేష్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ పాల్గొని యువతీ యువకులకు ఓటు హక్కు యొక్క విలువని వివరించి నమోదు చేసుకోవాలని ప్రజలకు తెలిపారు కార్యక్రమంలో బీఎల్ఓలు జి పద్మ, నీరజ, ఆర్పీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరించాలి



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం పీఆర్టియు మరియు టపస్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రాజు కు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా శంకర్ ,రమాదేవి, కే సత్యనారాయణ ,రఘు ,శ్రీరామ్, వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులపై మాట తప్పిన ప్రభుత్వం

- మోటార్ సైకిల్లు ఇచ్చే వరకు పోరాడుదాం



- జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్

నవతెలంగాణ - మదనాపురం

భవన నిర్మాణ కార్మికులపై బీఆర్ఎస్ ప్రభుత్వం మాట తప్పిందని వనపర్తి జిల్లా భవన నిర్మాణ సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ అన్నారు.కొత్తకోట మండలంలోని చర్లపల్లి గ్రామంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన సమావేశానికి నిక్సన్ హాజరై మాట్లాడారు.గత సంవత్సరం మేడే రోజున అసెంబ్లీలో కార్మిక శాఖ మంత్రి లక్ష మోటార్ సైకిళ్ళు ఇస్తామని అసెంబ్లీలో ప్రకటనలు చేసి ఇప్పటికీ నెరవేర్చకపోవడం సరి కాదని హామీలు నెరవేరే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వేలిముద్ర పద్ధతిని రద్దు చేసి ఐరిస్ పద్ధతిని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మొత్తం 25లక్షల మంది కార్మికులు ఉంటే గడిచిన తొమ్మిదేళ్లలో 15లక్షల మందికి మాత్రమే చట్టబద్ధత కల్పించారని మిగతా వారికి అన్యాయం చేశారన్నారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 05 న చలో హైదరబాద్ ఉంటుందని అందరూ జయప్రదం చేయాలని ఆయన కార్మికులను కోరారు. కార్యక్రమంలో సతీష్ కుమార్,శ్రీరామ్, తిరుపతయ్య, రవి,ఆంజనేయులు,రఘు, కృష్ణయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భూలక్ష్మి పూజలో మంత్రి సతీమణి

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలో రామ్ నగర్ లో భూలక్ష్మి అమ్మ వారి గుడి దగ్గర శ్రావణ మాసంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. రాంనగర్ యూత్ మహిళలతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి శుక్రవారం నాడు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అనంతరం ఆమె జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని మొక్కారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



యువతి, యువకులు ఓటరు నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ- వనపర్తి

అక్టోబర్ ఒకటి నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకోబోయే ప్రతి యువతి యువకుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా సెప్టెంబర్, 2, 3 వ తేదీన రెండు రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటర్ జాబితా పై ఓటర్లకు అవగాహన, కొత్త ఓటర్ల నమోదు,ఇతర మార్పు చేర్పులకు అవకాశం కల్పిస్తూ శని ఆదివారం రోజున జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవల్ అధికారులు ఓటరు జాబితా పట్టుకొని ఉంటారని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని జిల్లా ప్రజలను సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్లు పొరపాటుగా పడటం లేదా తొలగించడం లాంటివి ఏమైనా జరిగాయా అనే విషయాలను ప్రజలు ఈ రెండు రోజుల్లో బి.ఎల్ ఓ ల వద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని కోరారు. ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

విలేకరుల కాలనీలో అక్రమ పర్మిషన్లపై విచారణ చేపట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి పట్టణంలోని విలేకరుల కాలనీలో అక్రమంగా పర్మిషన్లు ఇచ్చి చేపట్టిన నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ మున్సిపల్ శాఖ రాష్ట్ర అధికారులు న్యాయ విచారణ చేపట్టాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బర్ డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని విలేకరుల కాలనీ సర్వేనెంబర్ 196/ఆ లోని (33బై 44 బేస్మెంట్) గొల్ల శాంతమ్మ భర్త బక్కన్న 2010లో ఇందిరమ్మ స్కీం కింద శ్రీనివాసపూర్ గ్రామ పంచాయతీ పర్మిషన్ తీసుకొని ప్రభుత్వ అనుమతితో బేస్మెంట్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఇదే బేస్మెంట్ పై 2011లో గోపాల్ తండ్రి వాసుదేవ్ శాంతమ్మకు వ్యతిరేకంగా వనపర్తి సీనియర్ సివిల్ కోర్టులో తప్పుడు కేసు వేశారని చెప్పారు. 2017 లో గోపాల్ వేసిన తప్పుడు కేసును కొట్టివేస్తూ శాంతమ్మకు అనుకూలంగా కోర్టు తీర్పునిచ్చింది అన్నారు. 2014లో ఇదే బేస్మెంట్ కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందన్నారు. ఈ కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ ఆ బేస్మెంట్ పై ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని కోరుతూ 2023 జూలై 18న గోపాల్ హైకోర్టును ఆశ్రయించగా వనపర్తి మున్సిపల్ కమిషనర్ కు డైరెక్షన్ ఇచ్చిందని ఆయన తెలిపారు. హైకోర్టు డైరెక్షన్ ను తుంగలోతుకి మున్సిపల్ కమిషనర్ 196/బి లో తప్పుడు పర్మిషన్ ఇచ్చాడని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమంగా నిర్మాణాలు చేపట్టడానికి మున్సిపల్ కమిషనర్, అధికారులు తప్పుడు పర్మిషన్లు ఇచ్చారని ఆరోపించారు. చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ గాని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు గానీ ఆబ్జెక్షన్ చేయకుండా, క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా ఇష్టానుసారంగా పర్మిషన్లు ఇస్తున్నారని విమర్శించారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు తప్పుడు పర్మిషన్లపై వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ శాఖ రాష్ట్ర అధికారులు కలుగజేసుకొని వనపర్తి పట్టణంలోని విలేకరుల కాలనీలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ బాధితురాలు అయిన శాంతమ్మకు ఇల్లు నిర్మాణానికి అవకాశం ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. తప్పుడు పర్మిషన్లు వెంటనే రద్దు చేసి, బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ అధికారుల ఏకపక్ష తీర్మానాలను వ్యతిరేకిస్తూ బాధితులు, కలిసి వచ్చే ప్రతిపక్షాలు ప్రజాసంఘాల బాధ్యులను కలుపుకొని మున్సిపల్ కార్యాలయం ముట్టడి, ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసనలు





నవతెలంగాణ- వీపనగండ్ల.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రాజు అన్నారు. మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఆశన్న, నవీన్, వెంకటేశ్వర్ గౌడ్, సీఐటీయూ నాయకులు రామన్ గౌడ్, బత్తుల రాముడు, తదితరులు పాల్గొన్నారు

పానగల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిక విత్తనాలను ఎండగడుతూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాన్గల్ మండలం రేమద్దుల, తెల్ల రాళ్లపల్లి తండాలో నిరసన చేశారు. తెల్ల రాళ్లపల్లి తండాలో జరిగిన ర్యాలీ కార్యక్రమంలో వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం బాల్య నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వాలు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. పెరిగిన నిత్యవసరం ధరలు తగ్గించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు సరిపైన కూలి అందజేయాలనీ యువతకు ప్రతియేటా ఇస్తానన్న 2కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పెరిగిన సిలిండర్ పెరిగిన నిత్యవస వస్తువుల ధరలు తగ్గించాలని, సంఘటిత అసంఘటిత కార్మికుల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రతలు కల్పించాలన్నారు. మహిళలపై జరిగే హింసత్మకమైన సంఘటలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సోమ్లా బాబు, బాలు, రేముద్దుల సీపీఐ(ఎం) నాయకులు కమలాకర్ ,భాస్కర్ గౌడ్ ,వెంకటయ్య, బాలకిషన్ , గ్రామ సమన్వయకర్త ఎం వెంకటయ్య , శాఖా కార్యదర్శులు జి వెంకటయ్య, భగత్ ,జి మల్లేష్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాలుపడితే చర్యలు తప్పవు

- నాగర్ కర్నూల్ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి



ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా సంఘ విద్రోహ చర్యలకు బాధ్యులు అయినా చట్టపరంగా చర్యలు తప్పవు. ఫ్రెండ్లీ పోలీసులకు సహకరిస్తే శాంతిభద్రతలు కాపాడుతాం. చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు బాధ్యులు కావద్దని నాగర్కర్నూల్ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆయన నవ తెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా మాట్లాడారు.

నవ తెలంగాణ
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవ : సార్ నమస్కారం బాగున్నారా సార్. మీరు వచ్చిన తర్వాత ఇసుక అక్రమ రవాణా కట్టడి చేశామని అంటున్నారు నిజమేనా ?

సీఐ : నేను నాగర్ కర్నూల్ వచ్చిన తర్వాత ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాను. ముఖ్యంగా దుందుభి నది నుండి ఇసుక బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాం.ఇసుక మాఫియాను గుర్తించి వారిని అక్రమాలకు పాల్పడితే ఎటువంటి చర్యలు తీసుకుంటామో తెలియజేశాం. అప్పటికి వినకపోతే చట్టం తన పని తాను చేసుక పోతుందని వివరిస్తున్నాం.

నవ : మీరు ఇన్ని చర్యలు తీసుకుంటున్న ఇప్పటికీ ఇసుక మట్టి అక్రమాలు జరుగుతున్నాయని మీ దృష్టికి రావడం లేదా ?

సీఐ: మట్టి ఇసుక అక్రమాల విషయంలో మైనింగ్ వారిది ముఖ్యమైన పాత్ర ఉండాలి. శాంతిభద్రతల సమస్య వచ్చినప్పుడు మేము వెంటనే స్పందిస్తాం. అయినా రామగిరి గుట్టపై జరుగుతున్న మట్టి మాఫియా గురించి మాకు తెలియదు. పరిశీలిస్తాం ఒకవేళ అక్రమాలు జరుగుతున్నాయని తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

నవ : రోడ్డు ప్రమాదాల నివారణకు మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

సీఐ: వాహనదారులు అజాగ్రత్తగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి. శిక్షణ లేకుండా వానలు నడిపితే ప్రమాదాలు కొనితెచ్చుకునే అవకాశాలు ఉన్నాయి. చిన్నపిల్లలు వాహనాలను నడపడం సరికాదు. వారి తల్లిదండ్రులే చిన్నపిల్లల వాహనాలను నడపడం నియంత్రించాలి. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే ఘోరమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం మనం చూస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడిపినట్లు మా దృష్టికి వస్తే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవు. వాహనాలకు లైసెన్సులు లేకుండా రోడ్డుపైకి వస్తే చర్యలు తప్పవు. ఫిట్నెస్ లైసెన్స్ యూనిఫామ్ తప్పనిసరిగా ఉండాలి. వాహనాలు కండిషన్లో ఉంటేనే రోడ్డుపై నడపాలి. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవు.

నవ :అసాంఘిక కార్యక్రమాలపై మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

సీఐ: ప్రధానంగా పట్టణంలో లాడ్జిల పై దృష్టి పెట్టాం. ఆధార్ కార్డు లేకుండా సరైన గుర్తింపు కార్డు లేకుండా లాడ్జిల్లోకి అనుమతులు ఇవ్వరాదు. రోడ్లపై మద్యం తాగడం వివాదాలకు గురి కావడం వంటివి జరుగుతున్నాయి. ఎంతటి వ్యక్తులైన చట్టానికి లోబడి పని చేసుకోవడం రాజ్యాంగబద్ధంగా నడుచుకోవడం వంటి మౌలిక లక్షణాలు కలిగి ఉండాలి.

నవ : సైబర్ నేరాలపై మీరు ఎటువంటి దృష్టి పెట్టారు ?

సీఐ : ఇప్పుడు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలకు గురవుతున్నారు. ముఖ్యంగా మనకు గుర్తుతెలియని ఓటీపీని చెప్పడం ద్వారా మన బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు వెళ్లిపోతాయి. గుర్తుతెలియని నెంబర్ నుండి ఫోన్లు చేసి సైబర్ నేరస్తులు అశ్లీల ఫోటోలు పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తారు. ఇలా బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా లక్షల రూపాయలు మన నుండి గుంజుకుంటారు. కుటుంబంలో ఇటువంటి అశ్లీల చిత్రాలు తెలిస్తే సమస్య వస్తుంది అని బెదిరి అడిగిన అన్ని డబ్బులు ఇస్తున్నారు. అటువంటి ఆప్షన్ల నుండి మన వెంటనే లెఫ్ట్ కావాలి. మన మిత్రులకు కుటుంబ సభ్యులకు నా ఫోన్ హ్యాక్ అయిందని ఎటువంటి సమాచారం వచ్చిన స్పందించ రాదు అనే సంకేతాన్ని పంపాలి. ఇటువంటి ఫోన్ల విషయంలో అమ్మాయిలు మరింత జాగ్రత్తగా ఉండాలి. అవతలి వ్యక్తి నుండి వచ్చిన ఫోను అనుమానాస్పదమని నమ్మితే వెంటనే 1930 నెంబర్‌కు ఫోను చేసి సమాచారం ఇవ్వాలి.

నవ: కుటుంబ కలహాలు ఫోక్సో కేసుల వంటివి వాటి పట్ల మీరు ఏలా స్పందిస్తున్నారు ?

సీఐ : కుటుంబ కలహాలు జరిగి హింసలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. అటువంటివారిని సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నాం. ముఖ్యంగా బాలబాలికలకు బెదిరింపులు అఘాయిత్యాల వంటివి జరిగితే నిందితులను పట్టుకుంటున్నాం. చిన్నపిల్లలను వివాహమాడిన నేరమే హెూప్స్ కింద అటువంటి ఘటనలను కట్టడి చేస్తాం

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సూచనలు సలహాలు ఏమిటి

సీఐ: ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలి. ఎక్కడైనా అక్రమాలు జరిగినట్లు శాంతిభద్రతలకు విఘ్నత కలిగిస్తే మాకు వెంటనే సమాచారం ఇవ్వాలి. ప్రజలతో పోలీసులు మిత్రుత్వాన్ని పెంచుకున్నారు. ప్రజలే పోలీసులుగా భావించి శాంతి భద్రతలను ఎక్కడికక్కడ నెలకొల్పాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసులే కాదు ప్రజలు నియంత్రణ చర్యలు తీసుకోవచ్చు. పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా ప్రజా స్వామ్యం విజయవంతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజ్యాంగ విలువలను ప్రజలే కాపాడాలి.

మిరప వేరుశనగ పంటల పరిశీలన

నవతెలంగాణ - పెబ్బేరు

మండలంలోని పలు గ్రామాలలో రైతులు సాగు చేసిన మిరప వేరుశనగ పంటలను జిల్లా అధికారి సుధాకర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. వ్యవసాయ శాఖ పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు కస్టర్ పరిధిలో ఉన్నటువంటి బూడిదిపాడు గ్రామంలో జిల్లావ్యవసాయ అధికారులు పంట పొలాలు క్షేత్ర సందర్శించారు. అందులో భాగంగా బూడిదపాడు గ్రామంలో మిరప పంటలను, వేరుశనగ పంటలను పరిశీలిస్తూ రైతు సోదరులకు తగు సలహా సూచనలు ఇచ్చారు. అదేవిధంగా రైతులు తమ పంటలను విత్తుకున్న ఎడల మీ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద తమ పంటలను ఆన్‌లైన్ పైల్లో పోర్టల్ నమోదు చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్ , గ్రామ రైతులు మహబూబ్ పాష, సురేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి ,అన్వర్, వెంకటయ్య, మన్నెం తదితరు రైతులు పాల్గొన్నారు.

కుల వృత్తిని నమ్ముకునే బ్రతుకుతున్నాం

- ఎమ్మెల్యే ఆల సహకారంతో అజ్జకొలు అభివృద్ధి
- నవతెలంగాణతో సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం



మదనాపురం : మేమంతా ఇప్పటికీ ఉమ్మడి కుటుంబంలా ఉంటూ అందరం కలిసి కులవృత్తిని నమ్ముకొని జీవనాధారం కొనసాగిస్తున్నామని అజ్జకొలు సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం నవతెలంగాణతో తెలిపారు. చిన్నప్పటి నుండి ఇతర ప్రాంతాలలో చెరువులను పట్టుకొని చేపల పెంపకం కొనసాగిస్తూ ఉండేవాళ్ళమన్నారు.కుల వృత్తిని నమ్ముకున్న తాము రాజకీయంలో కూడా ఉన్నత నాయకులకు అత్యంత ఆప్తులుగా ఉన్నామని వివరించారు.మాజీ శాసన సభ్యులు కొత్తకోట దయాకర్ రెడ్డి ఎంతో చొరవ చూపించే వారని ఆయన సూచనలతోనే అజ్జకొలు గ్రామానికి ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా ఎంపికయ్యానన్నారు.తరువాత గ్రామ అభివృద్ధి కోసం దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నామని వెల్లడించారు.గత ప్రభుత్వాల్లో ఏ నాయకుడు చేయని అభివృద్ధిని ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో సమస్యలను సాధికారత చేసి వివిధ పనులను అభివృద్ధి గావించామన్నారు అజ్జకొలు అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చొరవతో పనులన్నీ పూర్తిస్థాయిలో చేశామని ప్రత్యేకంగా ఆలకు ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోకండి : చిన్నారెడ్డి



వనపర్తి : బీఆర్ఎస్ పార్టీ నమ్మి మోసపోవద్దని, గుడ్డిగా నమ్మడం వల్లే తొమ్మిదేళ్లు మోసపోయామని మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు.వనపర్తి నియోజకవర్గంలో గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీల కార్యక్రమం తాడిపర్తి గ్రామంలో గోపాల్ పేట్ మండలం అధ్యక్షులు గణేష్ గౌడ్ ఇంటి దగ్గర శుక్రవారం ఏర్పాటు చేశారు. మండల కమిటీలకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అని, ఆమె రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చిన్నారెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది ఖచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్స్ నిరుద్యోగ యువతకు రైతులకు మహిళలకు ఎస్సీ ఎస్టీలకు చదువుకునే విద్యార్థులకు అందరికీ మేలు జరిగేలా కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ఉన్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సభలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ఎంతో గొప్ప డిక్లరేషన్ అని గుర్తు చేశారు. అసైన్డ్ భూముల పునరుద్దీకరణ, సమాన హక్కులు బిఆర్ఎస్ సర్కార్ లాక్కున్న అసైన్డ్ భూములన్ని తిరిగి లబ్దిదారులకు అప్పగిస్తామన్నారు. పోడు పట్టాల పంపిణీ పథకం కింద సోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ తెచ్చిన అటవీ హక్కుల చట్టం అమలు అర్హులందరికీ పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణ అభివృద్ధి పథకం కింద ప్రతి గూడెం తాండ గ్రామ పంచాయతీలకు ఏటా 25 లక్షల కేటాయిస్తామన్నారు. మూడు ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు చేస్తామన్నారు. మాదిగ మాల ఇతర ఎస్సి ఉప కులాలకు మూడు ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్ కు 750 కోట్ల నిధులను కేటాయిస్తామన్నారు. మూడు ఎస్టీ కార్పొరేషన్లు లో ఏర్పాటు చేస్తామన్నారు. తుకారం ఆదివాసి కార్పొరేషన్ సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్ ఎరుకల కార్పొరేషన్లు ఏర్పాటు ఏటా ఒక్కో కార్పొరేషన్ కు 500 కోట్లు నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఈ పథకాలన్నీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే అమలు పరుస్తామన్నారు. అందరికీ బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలన్న అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. కావున రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. గోపాల్ పేట్ మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన మత్స్యకార సంఘం నూతన కమిటీనిఎన్నుకున్నారు. సంఘము అధ్యక్షులు చింతల వెంకటయ్య ఉపాధ్యక్షులు పుట్టపాకుల శంకర్ కార్యదర్శి పుట్టపాకుల మన్యం తాడిపర్తి గ్రామానికి చెందిన మత్స్యకార సంఘం నూతనంగా ఎన్నుకున్న సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి గారు వారికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.మున్నూరు గ్రామానికి చెందిన యువకులు ఈరోజు మాజీ మంత్రి చిన్నారెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ గోపాల్పేట్ మండల అధ్యక్షులు గణేష్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు గోపాల్ పేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి గోపాల్పేట్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉపాధ్యక్షులు సుధాకర్ రావు అమరేందర్ గౌడ్ వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు గోపాల్పేట్ మండల ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉద్యమకారులను మోసం చేసింది తెలంగాణ



మహబూబ్‌నగర్ డెస్క్ : ఉద్యమకారులను మోసం చేసిన తెలంగాణ ప్రభుత్వం తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సీపీఎస్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ని నిరసిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉన్నతి శిక్షణ కేంద్రాల్లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్, టీపీఆర్‌టీయూ లక్ష్మీనారాయణ, సీపీఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్, ఎస్‌టీయూ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సీపీఎస్ అనేది ఉద్యోగులను అభద్రతకు గురి చేస్తుందన్నారు. రిటైర్ అయ్యే ఉద్యోగికి ఆర్థిక భద్రత ఉంటే మరింత బాధ్యత గా ఉంటుందన్నారు. సీపీఎస్ వద్దు, ఓపీఎస్ ముద్దు అని నినదించారు. ఆర్థిక సంస్కరణలు అమల్లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను ముందుకు తీసుకొచ్చారు. కొత్త రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన కొత్తల్లో కేంద్ర హోం శాఖా తెలంగాణను సీపీఎస్ కావాలా ఓపీఎస్ కావాలా అంటే తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్ కావాలని ఉద్యోగులను ఉద్యమంలో వాడుకొని మోసం చేసిందన్నారు. ఉద్యోగ ఉద్యమకారులను మోసం చేసిన తెలంగాణ ప్రభుత్వం తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, లక్ష్మయ్య, షఫీ, గౌస్, విజయ్ కుమార్, అంజనమ్మ, శ్రీశైలం పాల్గొన్నారు.

బల్మూరు : మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 1న విద్రోహ దినంగా పరిగణిస్తూ సీపీఎస్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భోగరాజు నర్సింహులు, లక్ష్మణ సామి, ఫర్జానా, ఆరిఫ్, లలిత, చందు, పాల్గొన్నారు.

ఉప్పునుంతల : తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబరు ఒకటి 2004 సంవత్సరం తర్వాత నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆఫీసులో నాయబ్ తహసిల్దార్ సరస్వతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, నాయకులు ఆంజనేయులు, రాజేష్, జగదీష్, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

సమస్యలపై రాష్ట్ర మంత్రులను కలుస్తాం..



వెల్దండ : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు త్వరలో రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను కలవనున్నట్లు వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వెల్దండ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికలలో బీఆర్ఎస్ గెలుపు కోసం కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామం శివారులో దాదాపు 18 ఎకరాల ఓఆర్సీ భూములకు పట్టాలు ఇప్పిస్తామని ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తరపున హామీ ఇచ్చారు. నేటికీ పరిష్కారం కాకపోవడంతో వందలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కల్వకుర్తిలో 100పడకల ఆసుపత్రి, ఆమనగల్ పట్టణంలో 50 పడకల ఆసుపత్రి, నియోజకవర్గంలో బీటీ రోడ్లు, చివరి ఆయకట్టు నాగిళ్ల వరకు సాగునీటిని అందించేందుకు పనులు పూర్తిచేయాలని కోరుతూ మంత్రులకు విన్నవిస్తామన్నారు. ఆయన వెంట జిగుడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్ ఉన్నారు.

ఘనంగా కేసి గుప్తా జయంతి



మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 1 నుంచి వారం రోజుల పాటు వాసవి క్లబ్ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా జయంతి వేడుకలు పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత అధ్యక్షులు ఆధ్వర్యంలో సిల్వర్ స్టార్ కేసీసీఎఫ్ ఆపైన, శ్రేయోభిలాషి తీసుకున్న సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ అధ్యక్షులను సన్మానించారు. ఈసందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్, చార్టెడ్ ప్రెసిడెంట్ వాస రమేష్ మాట్లాడుతూ క్లబ్ ప్రారంభించి నేటికీ 67 సంవత్సరాలు పూర్తయిందని కేసి గుప్తా వాసవి క్లబ్ ఫౌండర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా క్లబ్బులు ఉన్నాయన్నారు. ఈ క్లబ్ ద్వారా ఎంతోమంది పేదలకు అనేక రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని ఆదుకుంటుందని తెలిపారు. విద్య, వైద్యం, చారిటీ ప్రోత్సాహం లాంటి ఎన్నో కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికి అలాగే సమాజంలో అవసరత ఉన్న ప్రతి వారిని గుర్తించి వారిని ఆదుకోవడంలో ముందు వరుసలో ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఆకుతోట మధుసూదన్, వాసవి క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి, రమణ కుమార్, కార్యదర్శులు కంచర్ల సంపూర్ణ, శ్యాంసుందర్, కోశాధికారులు పోల అర్చన, రవికుమార్, వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎల్.కోదండరాములు, దొంతు శంకర్, మిడిదెడ్డి, చంద్రశేఖర్, హరిబాబు, గంధం ప్రసాద్, బాదం శివ, బాదం నరేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



తెలకపల్లి : ఇటీవల మరణించిన మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన పరశురాములు కుటుంబాన్ని శుక్రవారం బీఎస్పీ మండల నాయకులు పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు బీఎస్పీ మండల అధ్యక్షులు ఆర్‌కే.శివశంకర్, కన్వీనర్ మద్దెల బండ సాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజు, రజినీకాంత్, మల్లేష్, బాలు పాల్గొన్నారు.

పలువురికి మాజీ మంత్రి నివాళులు



కోడేరు : మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ఏపూరి ఎల్లయ్య, ఈడిగె వీరయ్యలు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వారి భౌతికకాయానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కోడేరు మండల మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు, తీగలపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక **3**

నాగర్ కర్నూల్

శనివారం 02 సెప్టెంబర్ 2023 - www.navatelangana.com

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎంఈఓ

నవతెలంగాణ-తెలకపల్లి

క్రీడల వలననే మానసిక ప్రశాంతత శారీరక, శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యాలు సాధ్యమని మండల విద్యాధికారి ఎస్. చంద్రుడు నాయక్ అన్నారు. శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, ఎస్జీఎఫ్ సెక్రటరీ పాండులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడాస్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. మండలంలోని వివిధ అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్‌ల నుంచి 300మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జి.లక్ష్మణ్, పీడీ, సీనియర్ పీఈటీ దోరెడ్ల శ్రీను, లక్ష్మీపతి, వెంకటేష్, టీజీపేట రమేష్, భాస్కర్, బాలయ్య, నరేందర్, సరస్వతి,



హైమావతి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ గుగ్గిళ్ల ప్రకాష్ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై ప్రత్యేక క్యాంపెయిన్

కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధం గా అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకోబోయే ప్రతి యువతి, యువకుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా సెప్టెంబర్ 2, 3 తేదీలలో రెండు రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఓటర్ జాబితాపై ఓటర్లకు అవగాహన, కొత్త ఓటర్ల నమోదు, ఇతర మార్పు చేర్పులకు అవకాశం కల్పిస్తూ శని, ఆదివారం జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవల్ అధికారులు ఓటరు జాబితా పట్టుకొని ఉంటారని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని జిల్లా ప్రజలను సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్లు పొరపాటుగా పడటం లేదా తొలగించడం లాంటివి ఏమైనా జరిగాయా అనే విషయాలను ప్రజలు ఈ రెండు రోజుల్లో బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని కోరారు. ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉద్యోగుల హెల్త్ కార్డుపై ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో హైదరాబాద్ అవేర్ ఆస్పత్రి స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఉచిత మెడికల్ క్యాంపును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణ కూడా అంతే ముఖ్యమన్నారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగుల హెల్త్ కార్డు ఆధారంగా ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 35 సంవత్సరాల పై పడ్డ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. హెల్త్ క్యాంపులో పలు రకాల జబ్బులకు సంబంధించిన టెస్టు రిపోర్ట్ ఆధారంగా చికిత్సలు చేయించుకునేలా వెసులుబాటు కల్పిస్తామని సూచించారు. సుమారు 400 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం



చేసుకున్నారు. బీపీ, షుగర్, కంటి, దంత, గైనకాలజీ పరీక్షలతో పాటు ఈసీజీ, 2డీ ఎకో వంటి గుండె సంబంధిత పరీక్షలు సైతం నిర్వహించారు. టెస్టులు నిర్వహించిన సిబ్బంది అవసరమైన వారికి సలహాలు, సూచనలు చేశారు. ఫిట్‌నెస్‌కి, డైట్‌కి సంబంధించి కూడా పలు టిప్స్ ఇచ్చారు. హైదరాబాద్ అవేర్ ఆస్పత్రి ఆర్థోపెటిక్ డాక్టర్ యశ్వంత్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రోస్, కార్డియాలజిస్ట్ డాక్టర్ అబ్దుల్ రహమాన్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ శివ తదితర వైద్యులు ఉద్యోగస్తులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వరి, లక్ష్మీనారాయణ, ఏపీడీలు శ్రీనివాస్, చంద్రశేఖర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సాగునీటితో పంట పొలాలు సస్యశ్యామలం చేశా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-తెలకపల్లి

తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్లలో రైతులకు హామీ ఇచ్చిన మేరకు కేఎల్ఐ కాలువల ద్వారా సాగునీరు ఇచ్చి పంట పొలాలను సస్యశ్యామలం చేశానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. ప్రతిచోటా సమస్యలు సహజం నిరంతరం సమస్యల పరిష్కారానికి పని చేస్తూనే ఉండటం నాయకుడి ధర్మమన్నారు. ప్రజా ప్రస్థానంలో పాదయాత్ర ద్వారా ఏ గ్రామానికి వెళ్లినా ఇండ్లు, పింఛన్లు మాత్రమే అడుగుతున్నారన్నారు. ఈ నియోజకవర్గాన్ని అప్పటి కాంగ్రెస్ నాయకుల పరిపాలనలో ప్రజలకు కన్నీళ్లే మిగిల్చరన్నారు. నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కాలేజీ, మండలాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా నని తెలిపారు. తాను రాజకీయాలకు డబ్బు, పదవి కోసం రాలేదని చేతనైనంత ప్రజాసేవ చేయడానికి వచ్చానన్నారు. నెల రోజుల్లో వట్టెం రిజర్వాయర్ ప్రారంభం అవుతుందని రిజర్వాయర్ వల్ల 1.75లక్షల ఎకరాలకు సాగునీళ్లు వస్తాయన్నారు. గతంలో ఈ ప్రాంతంలోని భూములు నీళ్ల లేక నెర్రెలు ఇచ్చుకునేవన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ సంకల్పంతో ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్టుల కాలువల వల్ల భూగర్భ జలాలు పెరిగి నీళు భూమిలో నుంచి ఉబికి వస్తున్నాయన్నారు. రాత్రిపూట పొలాల వద్ద రైతులు కావలి ఉండే పరిస్థితులు పోయాయన్నారు. ఈ పదేళ్లలో పాదయాత్ర ద్వారా తాను నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నానని తెలిపారు. ఇంకా ప్రజల నుంచి పాదయాత్రలో వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నాలు చేస్తున్నానురన్నారు. ఇలాంటి యాత్రను తప్పుదోవ పట్టించేలా కొందరు కుట్రలు పన్నుతున్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలకు సేవ చేయడమే నా రాజకీయ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ కొమ్ము మధు, మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, కార్వంగ సర్పంచ్ గాజుల లక్ష్మీదేవి పాల్గొన్నారు.

మహిళల రక్షణపై విద్యార్థులకు అవగాహన

అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీనివాస పద్మావతి కాలేజ్‌లో షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్.రామేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు మహిళల రక్షణపై షీ టీమ్ పని తీరుపై చెప్పారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100, షీ టీమ్ నెంబరుకు 871257676 ను సంప్రదించాలన్నారు. లేదా మెసేజ్ చేయాలన్నారు. అమ్మాయిలు, ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్‌ని సంప్రదించి, వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని, అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలన్నారు. సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకోవాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదన్నారు. ఒక వేళ సోషల్ మీడియాలో హరాస్మెంట్, సైబర్ క్రైమ్‌కు గురి అయితే తక్షణమే 1930 లేదా డయల్ 100కి షీ టీమ్ కానీ,



పోలీసులకు కానీ సంప్రదించాలని తెలిపారు. షీ టీమ్‌ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని **HAWKEYE APP, face book, Twitter, Instagram** ఉపయోగించుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియాలో కూడా షీ టీమ్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమంలో ఏఎస్ఐ విజయలక్ష్మి, హెచ్‌సీ వెంకటయ్య, కానిస్టేబుల్స్ వెంకట్ నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ రావు, డీసీపీఓ ఇంచార్జ్ శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ నెల 11 నుంచి అంగన్వాడీల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-కొల్లాపూర్

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లాపూర్ ఐసీడీఎస్ కార్యలయంలో జూనియర్ అసిస్టెంట్ సువర్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 చెల్లించాలన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటీటీ చెల్లించాలన్నారు. పని భారం తగ్గించాలని సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాతకాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్ బెనిఫిట్స్ తూతూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. అదేవిధంగా టీచర్లకు 10 లక్షలు ఇవ్వాలని ఐదు లక్షలు హెల్పర్లకు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా గుర్తించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తక్కువ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల పనులు చేస్తూ అంగన్వాడీలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మరొకవైపు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ సెంటర్లలో మూసివేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. గతంలో



యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడి వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాల న్నారు. లేదంటే ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, అంగన్వాడి జిల్లా నాయకురాలు కే.నీరజ, లక్ష్మి శ్రీవాణి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలలో అర్థశాస్త్రం, ఉర్దూ బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీలో కనీసం 55శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పీజీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. పీహెచ్‌డీ లేదా నెట్/సెట్ అర్హత కలిగి బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో ఈ నెల 9వతేది మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపల్ తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



తిమ్మాజిపేట : మండలంలోని బీఆర్ఎస్‌కు చెందిన 110మంది యువకులు బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం దానం బాలరాజు, దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కూచుకుల్ల రాజేష్ రెడ్డి నివాసంలో తుమ్మలకొండ తాండ, గోరిట, గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, యువకులకు రాజేష్ రెడ్డి వారికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజ్, దామోదర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, దేవస్వామి, కాళ్ళ వరుణ్, మాధవులు, జనార్ధన్, సహదేవు పాల్గొన్నారు.

చెంచుల సమస్యలపై పోరాడుతాం : బీఎల్‌పీ



బల్మూరు : చెంచు గిరిజనుల సమస్యలపై బీఎల్పీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అచ్చంపేట నియోజకవర్గ బీఎల్పీ నాయకులు శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెంచుగూడెం గ్రామంలో చెంచుల సమస్యలను తెలుసుకునేందుకు సందర్శించారు. భూమిలేని వాళ్ళు, గిరిజన బంద్ రూ.10 లక్షలు రాని వాళ్ళు, రేషన్ కార్డులు, పెన్షన్స్ లేని వాళ్ళు చాలామంది ఉన్నారన్నారు. ఐటీడీఏ లక్ష ఇరవై వేల రూపాయలు అందని వాళ్ళు చాలామంది ఉన్నారన్నారు. చదువుకున్న ఉద్యోగాలు రాని నిరుద్యోగులు చాలా మంది ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కచ్చితంగా రాష్ట్రంలోని పేద ప్రజల పక్షాన నిలబడి ఈ ఆదివాసి కుటుంబాలకు గిరిజన బందు పది లక్షల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. చెంచు కుటుంబాలను ఆదుకోవాలి డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం ప్రతి ఇంటికి 15లక్షలు అందించాలన్నారు. భూములేని ప్రతి పేద కుటుంబానికి బతుకు భరోసా పాస్‌బుక్ అందించి ఆదుకోవాలన్నారు. సంవత్సరానికి రూ.80వేల పేదల అకౌంట్లో జమ చేయాని, కేంద్ర ప్రభుత్వం 20,000 జమ చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చెట్లు కొట్టుకుంటే పట్టాలు పేదలకు అందించాలని డిమాండ్ చేశారు.

యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్



కల్వకుర్తి : కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు లైసెన్సులు పంపిణీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. మొత్తం 3516 మంది యువతి, యువకులు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజలకు సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నానని చెప్పారు. రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాలు లక్ష్యంలో పనిచేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే నియో జకవర్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



కోడేరు : మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో 'గడప గడపకు కాంగ్రెస్' కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి, వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపుకు పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల శాంతియుత ర్యాలీ

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ ఆర్డీఓ కార్యాలయం నుంచి నూతన కలెక్టరేట్ వరకు శుక్రవారం జిల్లా సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్‌కు ఉద్యోగస్తుల డిమాండ్లతో కూడిన మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. మినిమం టైం స్కేల్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు నందు జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ఇతర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం(మినిమమ్ టైమ్ స్కేల్) అమలు చేస్తున్నారన్నారు. కావున రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా, కేజీబీవీ, యూఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్‌ను అమలు చేసి ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు. సమగ్ర శిక్షా, కేజీబీవీ, యూఆర్ఎస్‌ను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికి మినిమమ్ టైమ్ స్కేలును (కనీస వేతనం) అమలు చేయాని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన 180రోజుల





ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం, నగదు రహిత వైద్య సదుపాయం, హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలన్నారు. మరణించిన, గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పదిర రమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాజవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్వోజు మురళి, జిల్లా కోశాధికారి మీడియా కో-ఆర్డినేటర్ పాషా ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ఆలయాలకు సోలార్ లైట్లు విరాళం



అలంపూర్ : జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు శుక్రవారం గ్రీన్ కో కంపెనీకి చెందిన వైస్ ప్రెసిడెంట్ వేణు గోపాల్, రాం ప్రసాద్ లు 11 సోలార్ లైట్లు విరాళంగా సమర్పించారు. వీటి విలువ దాదాపు మూడు లక్షల ఇరవై ఐదు రూపాయలు ఉంటుందని తెలిపారు. వీటిని ఆలయ కార్యనిర్వహణాధికారి పురెందర్ కుమార్, చైర్మన్ బి. చిన్న కృష్ణయ్యలకు అందజేశారు.

ఆలయాల దర్శించుకున్న ప్రముఖులు..

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను గుల్బర్గా ఇంటెలిజెన్సీ ఎస్పీ కిషోర్ బాబు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రెండవ ఏఎన్ఎంల నిరసన



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండవ చేపట్టిన సమ్మె శుక్రవారానికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె సందర్భంగా రెండవ ఏఎన్ఎంలు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. పంచాయతీ రాజ్ పాత ఆఫీస్ ఆవరణలోని సమ్మె శిబిరం నుంచి బయలుదేరి బస్టాండ్, ఆర్డీవో కార్యాలయం, పాత పోలీస్ స్టేషన్ తదితరచోట్ల దుకాణాల యజమానులను, ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు, ప్రజలను కలిసి బిక్షం వేయాలని వేడుకొని నిరసన తెలిపారు. తమఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, మల్టీపర్పస్ ఏఎన్ఎంల నియామకానికి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. క్రోబద్దీకరించేదాకా పోరాటం కొనసాగుతుందని పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగులు ప్రజలు తమ న్యాయమైన కోరికలకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఏఎన్ఎంల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి లక్ష్మమ్మ నాయకులు రమ, లక్ష్మి ,ఉమ, ఉమామహేశ్వరి, శాంత ,అనసూయ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



వనపర్తి : జిల్లా న్యాయ సేవాదికార సంస్థ వనపర్తి ఆధ్వర్యంలో ఎస్ వి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎన్. బాలానగయ్య, శ్రీనివాసచారి, ఉత్తరయ్య, సఖీ కేంద్రం నిర్వాహకులు కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల వెరిఫికేషన్ : డీఈఓ



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ కేజీబీవీ పాఠశాలల్లో కొత్తగా ఏర్పడి ఖాళీగా ఉన్న వివిధ పోస్టులకు సెప్టెంబర్ 2 తేదీ శనివారం వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు డీఈఓ గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకే ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు స్వీకరించిన అనంతరం పరీక్ష నిర్వహించగా.. ప్రభుత్వం ఆగస్టు 10న విడుదల చేసిన ఫలితాల మెరిట్ మరియు రోస్టర్ ఆధారంగా చారకొండ కేజీబీవీలో ఒక తెలుగు సీఆర్టీ, అమ్రాబాద్ కేజీబీవీలో ఒక ఇంగ్లీష్ సీఆర్టీ, చారకొండ కేజీ బీవీలో మ్యాథ్స్ సబ్జెక్ట్ సీఆర్టీ, పెద్దకొత్తపల్లి కేజీబీవీలు ఫిజికల్ సైన్స్ సబ్జె క్టుకు సంబంధించిన 2 సీఆర్టీలు, చారగొండ కేజీబీవీలో ఒక సోషల్ పోస్టు ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత సాధించిన 1:3 నిష్పత్తి ప్రకారం అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, జిల్లా కేంద్రం లోని డీఈవో కార్యాలయంలో సెప్టెంబర్ 2వ తేదీ తేదీన శనివారం 1/ 3 నిష్పత్తి ప్రకారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తామని తెలిపారు. అదే రోజు సాయంత్రం జాబితా విడుదల చేస్తామని, ఈ నెల 4న జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే అభ్యర్థుల నుంచి స్వీకరించి ఈ నెల 5వ తేదీన ఎంపికైన అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఈఓ తెలిపారు.

విద్యార్థుల్లో అభ్యసన ఫలితాల సాధనకు ఉన్నతి కార్యక్రమం : డీఈఓ



కందనూలు : విద్యార్థులలో కనీస సామర్థ్యాలతో పాటు అభ్యసనా సామర్థ్యాలు సాధనకు ఉన్నతి కార్యక్రమం ప్రారంభమైందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందరాజులు అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లాలో ని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 720 మంది సబ్జెక్టు ఉపాధ్యాయులకు ఉన్నతి శిక్ష కార్యక్రమం మొదలైందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం గోవిందరాజులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 24 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులలో కనీస సామర్థ్యాలతో పాటు అభ్యసన ఫలితాలు సాధనకు ఈ ఉన్నతి కార్యక్రమం ప్రారంభించినట్టు తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలలో గుణాత్మక ఫలితాల సాధనకు లక్ష కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. సర్కారు బడిలో రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు మన ఊరు మనబడి ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. సైన్స్ కిట్, గ్రంథాలయ పుస్తకాలు, డబుల్ డిస్క్ బెంచీలు, గ్రీన్ చార్ట్ బోర్డులు, డిజిటల్ టీవీలు ఏర్పాటు చేసిందని అన్నారు ఉపాధ్యాయులు తరగతి గదిబోధనలో వినియోగించాలని కోరారు విద్యార్థులను సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధగా ఉపాధ్యా యులదే అని చెప్పారు శిక్షణలో అవగాహన చేసుకున్న విషయాలు తరగతి గదిలో ఆచరణలోకి వస్తేనే విద్యా ప్రమాణాలు సాధించ గలుగుతామని అన్నారు సర్కారు బడికి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలు వస్తారని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ ఎండి షర్ఫుద్దీన్ జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి కోర్స్ కోఆర్డినేటర్ తిరుపతయ్య మరియు వివిధ సబ్జెక్టుకు సంబంధించి రిసోర్స్ పర్సన్స్ అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏఎన్ఎంల సమ్మె



జోగులాంబ గద్వాల : తమను రెగ్యులరైజ్ చేయాలని గద్వాల జిల్లా కేంద్రంలో చేపట్టిన ఏఎన్ఎంల సమ్మె శుక్రవారం నాటికి 17వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు రంగన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఏఎన్ఎం లకు నోటీసులివ్వడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమానికి సామాజిక ఉద్యమకారులు డాక్టర్ ప్రేమ్ కుమార్, నాగన్న మద్దతు పలికారు. ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణను వైద్య రంగంలో మొదటి స్థానంలో ఉంచడానికి, ఎలాంటి ప్రాణాంతకమైన భయంకరమైన కరోనా లాంటి రోగాలు వచ్చినా సరే వాటికి భయపడకుండా మేము ఆరోగ్యశాఖలో ఎంతో మెరుగైన అందిస్తున్న వారిని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, సరస్వతి, సులోచన, భారతి, పార్వతి, సువర్ణ కవిత కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు..

దళితుల అభ్యున్నతికి 'దళితబంధు'

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల : దళితుల అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం తీసుకొచ్చారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కే.టి దొడ్డి మండలంలోని యార్సన్ దొడ్డి గ్రామానికి చెందిన హరిజన జయన్నకు దళితబంధుకు ఎంపిక కావడంతో రూ. 10 లక్షల వ్యయంతో ట్రాక్టర్ వావానాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా తాళంచెవి లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా ఎదగాలని సీఎం కేసీఆర్ దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టి నట్లు తెలిపారు. దళితులను గతంలో ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారే తప్పా వారికి ఏమాత్రం కూడా ఇలాంటి ఆర్థిక పథకాలకు ఎలాంటి ప్రయోజనాలు పెట్టలేదని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల మహిళలకు కుట్టుమిషన్లు, కుటీర పరిశ్రమలకు సంబంధించిన పరికరాలను అందజేస్తూ వారికి అన్నివిధాలుగా అండగా నిలిచి దళితులు ధైర్యంగా బతికేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలిచిన నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. త్వరలోనే దళిత బంధు పథకం ద్వారా మరికొంతమంది దళితులకు జీవితాలలో వెలుగులు నింపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, కోడిగుడ్ల సలాం, శ్రీనివాస్ రెడ్డి , నాసిర్, చిన్న నరసింహులు జయన్న, హనుమంతు కృష్ణ నాగప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అవినీతిపాలనతో ప్రజలు విసిగిపోయారు

- ఎమ్మెల్యే అబ్రహం అభ్యర్థిత్వాన్ని నిరసిస్తూ ప్లకార్డులతో నిరసన ర్యాలీ
- ఇటిక్యాల ఎంపీపీ స్నేహ, జెడ్పీటీసీ హనుమంత్‌రెడ్డి

ఇటిక్యాల : అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వీ. ఎం అబ్రహం, తన కుమారుడు అజయ్ ఇసుక మాఫియా, అవినీతి పాలనతో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు విసిగిపోయారని ఇటిక్యాల ఎంపీపీ స్నేహ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ ఎర్రవల్లి చౌరస్తా వరకు ప్లకార్డులతో నిరసన ర్యాలీ చేపట్టారు. అంతకుముందు ఎరవల్లిని నూతన మండలంగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్నేహ, జెడ్పీటీసీ హనుమంతు రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరవేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో మాత్రం అబ్రహం పాలనతో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అబ్రహం అసమర్థ పాలనతో అలంపూర్ నియోజకవర్గానికి ఒక్క డబల్ బెడ్ రూమ్ నిర్మాణం కూడా చేపట్టలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవుల నుంచి ప్రతి పనికి కమిషన్లను తీసుకుంటా బీఆర్ఎస్ పార్టీకి, బిఆర్ఎస్ కార్యకర్తలు అవమానాలకు గురయ్యే విధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అబ్రహం ఒంటెద్దుపోకడతో కార్యకర్తలను పట్టించుకోకుండా కమిషన్ల కోసం పనులు చేయడంతో బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కలిగిస్తున్నారన్నారని విమర్శించారు. ఇప్పటికైనా అలంపూర్ నియోజకవర్గ అభ్యర్థి అంశంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఐటీశాఖ మంత్రి కేటీఆర్, జిల్లా ఇన్‌చార్జి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి లు పునరాలోచన చేసి బి ఫాం మార్చి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాందేవ్ రెడ్డి, అలంపూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, షేక్ పల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, వల్లూరు ఎంపీటీసీ విజయ్ కుమార్, సాసనూలు సర్పంచ్ మల్లన్న, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, కోటిరెడ్డి, వల్లూరు రవి ప్రకాష్, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగ బలిమి, లక్ష్మీనారాయణ రెడ్డి తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థినులకు అవగాహన

జోగులాంబ గద్వాల్ : ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు.. భరోసా సెంటర్ సిబ్బంది గద్వాల్ పట్టణం నల్ల కుంట లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు భరోసా సెంటర్ అందిస్తున్న సేవలు, మొబైల్ వినియోగం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చదువు ప్రాముఖ్యత, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, అత్యవర సమయంలో వినియోగించుకోవాల్సిన డయల్-100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, బరోసా సెంటర్ మొబైల్ 6303923257 ప్రాముఖ్యత, బాధిత మహిళలకు బరోసా కేంద్రం అందిస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లను ఎల గుర్తించాలో వివరించారు. ఎవరైన విద్యార్థులను బ్యాడ్ టచ్ చేసినట్లు అయితే వెంటనే తల్లి తండ్రులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు ఇంట , బయట ఎలాంటి లైంగిక వేధింపులకు గురైన వెంటనే బరోసా సెంటర్ మొబైల్ 6303923257 కు తెలియజేయాలని సూచిస్తూ ఫోక్సో యాక్ట్‌పై వివరించారు. విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టాలని , ఉపాధ్యాయుల సూచనలూ పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. వీలైనంత వరకు స్కూల్ దశలో మొబైల్ లకు దూరంగా ఉండాలని, తప్పని సరి పరిస్థితుల్లో మొబైల్ ను వినియోగించాల్సి వస్తే సైబర్ నేరాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ -100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వినియోగంపై తెలిపారు. యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని, ఎవరైనా గుట్కాలు, గంజాయి, తదితర మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మహిళలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, జరిగే నష్టాలపై వివరించారు. విద్యార్థినులు వేధింపులకు గురైతే పోలీస్ షీ టీం నెం 8712670312 కు ఫోన్ కాల్ లేదా వాట్సప్ మెస్సేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారి పై చట ప్రకారం చర్యలు తీసుకుంటారని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారన్నారు. బాధిత మహిళలకు భరోసా కేంద్రం అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా సిబ్బంది శ్వేతా , కవిత , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్యుత్ రెడ్డి, ఉపాధ్యాయులు స్పందన, అరుణ పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.



ధరల పెరుగుదలను నియంత్రించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి

వనపర్తి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసరాలు వస్తువుల ధరలు పెరుగుదలను నియంత్రించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వనపర్తి జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యోగాల కల్పన కోసం 2023 సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాపిత క్యాంపెయిన్ నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా వనపర్తి జిల్లా సాయి నగర్ కాలనీ 27వ వార్డు లో ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీ మాట్లాడుతూ కూరగాయల ధరలు విపరీతంగా ఊహించని రీతిలో పెరిగాయన్నారు. నిత్యవసరాలు, పప్పులు చక్కెర పాలు ఉప్పు అల్లం పచ్చిమిర్చి బంగాళదుంప బియ్యం గోధుమలు వంటి పదార్థాలు ధరలు కొన్ని నెలలుగా పెరుగుతున్నాయన్నారు.డీజిల్, పెట్రోల్ అంతర్జాతీయంగా చమురు ధరలు నిలకడగా ఉన్నప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలపై పన్నులు విధించడం ధనికులకు సబ్సిడీ ఇవ్వడం కేంద్ర బిజెపి విధానమన్నారు. వంట గ్యాస్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజల జీవనంపై మోడీ ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసిందన్నారు. ద్రవ్యోల్బణం వినియోగదారుల ధరల సూచి గరిష్ఠ స్థాయికి చేరిందన్నారు. ప్రతిఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని హామీ ఇచ్చి బిజెపి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద ఆర్థిక విధానాలను దూకుడుగా అమలు చేయడం వల్ల అధిక ధరలు, నిరుద్యోగం పెరుగు తున్నాయని ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకుపోవాలని క్యాంపెయిన్ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సహాయ కార్యదర్శి సాయిలీల, కాలనీ ప్రజలు, అలివేల, వెంకటస్వామి, సక్కు తదితరులు పాల్గొన్నారు.



యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.25 లక్షల సాయం



జోగులాంబ గద్వాల : యాదవ సంఘం నాయకులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. యాదవ సంఘం కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే సానుకులంగా స్పందించి వెంటనే రూ. 25 లక్షల యాదవ సం ఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నాగేష్ బాబు, నాగులు యాదవ్, బీచుపల్లి, ఎస్‌వీఆర్ రాజు, శ్రీనివాస్ యాదవ్, నర్సింహులు, చక్రదర్ అంజి. పవన్‌యాదవ్, వీరాపురం వెంకట్రాములు, లక్ష్మన్న రాము నవీన్ శ్రీనివాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు .

రూ.5లకు భోజనం

- బీఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు



జోగులాంబ గద్వాల : ఆకలితో ఉన్న అభాగ్యుల కడుపు నింపే ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన రూ. 5ల భోజన క్యాంటీన్ ను నాగర్ దొడ్డి వెంకట్రాములు శుక్రవారం సందర్శించి అభాగ్యులకు అన్నం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం రైతులు, ప్రజలు, వ్యాపారులు, వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ప్రతిరోజు వచ్చి వెళుంటారని అందులో తిరుగు ప్రయాణానికి డబ్బులు లేక చాలామంది ఇబ్బందులు పడుతూ మధ్యాహ్న భోజనం చేయకుండా వెళ్తుంటారని తెలిపారు. ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మధ్యాహ్న సమయంలో అభాగ్య జీవుల ఆకలి తీర్చేందుకు రూ.5లకే భోజనం ఏర్పాటు చేశారన్నారు. హెూటళ్లకు వెళ్లి వందల రూపాయల డబ్బులు వెచ్చించి ఆకలి తీర్చుకునేందుకు నానా ఇబ్బందులు పడేవారన్నారు. మరికొందరు తెచ్చుకున్న డబ్బులు సరుకుల కొనుగోలుకు సరిపొకపోవడంతో ఖాళీ కడుపులతో గ్రామాలకు పయనమయ్యే వారని, అలాంటి వారి కోసం, పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న యాచకులు, పిల్లల ఆదరణ కరువైన తల్లిదండ్రుల కోసం, రోజువారి కూలీలు, కార్మికులకు ఎలాగైనా వారికి ఒక్కపూట కడుపు నిండా భోజనం అందించాలని తలంచిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గత ఏడాది సెప్టెంబర్ 21న తన జన్మదినం సందర్భంగా చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో రూ.5లకే భోజనం ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు.

అనుమతిలేని మందులు విక్రయిస్తే చర్యలు

- ఏ డీ ఏ సక్రియానాయక్



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో ఏర్పాటుచేసిన పురుగుమందుల దుకాణాల్లో ప్రభుత్వం నుంచి అనుమతి ఉన్న మందులనే విక్రయించాలని ఏడీఏ సక్రియానాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వివిధ పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూవ్యాపారస్తులు రైతులకు విక్రయించే పురుగుమందుల తేదీలను, ఎమ్మార్పీ ధరలను, కాలం చెల్లిన మందులను పరిశీలించారు. పురుగుమందులను అధిక ధరలకు అమ్మిన, కాలం చెల్లిన మందులు నమ్మిన దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, పురుగుమందులు రైతులకు విక్రయించేటప్పుడు తగు రసీదులు ఇవ్వాలని లేనిచో శాఖ పరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలలో రూ.1.30 లక్షల విలువగల అనుమతి లేని మందులను నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

ఓటర్ నమోదుకు ప్రత్యేక శిబిరం : కలెక్టర్



నారాయణపేట టౌన్ : జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఓటర్ నమోదుకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు . జిల్లాలోని ఓటర్లు స్థానిక బూత్ స్థాయి అధికారి వద్ద ఉన్న ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని, వెబ్ సైట్, ఓటర్స్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చూసుకొని, పేరు లేని పక్షంలో ఫారం- 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు వివరాలలో సవరణలు అవసరమైతే ఫారం - 8 నింపి సవరణలు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధి లక్ష్యం : సర్పంచ్



ఊట్కూర్ : గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, వీటి కోసం నిరంతంగా పనిచేయడం జరుగుతుందని చిన్న పొర్ల గ్రామ సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని ఆరవ వార్డులో గ్రామ పంచాయతీ నిధుల ద్వారా రూ.8 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై.. బీఆర్ఎస్‌లో చేరిక

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్థానిక 6వ వార్డు బీసీ కాలనీకి చెందిన వివిధ పార్టీలకు చెందిన ప్రజలు బీఆర్ఎస్‌లో చేరారు. దాదాపు 170 మంది కాంగ్రెస్, బీజేపీ కి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణపేట నియోజకవర్గంలో జిల్లా కేంద్రంలో జరుగుచున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఆసక్తి చూయిస్తున్నారన్నారు. దేశం మొత్తంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి నియోజకవర్గంలో పనులు నిర్వహిస్తున్నారని, రాబోయే రోజుల్లో నారాయణ పేటకు ఇంకా మంచి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపిస్తోందని, రానున్న రోజుల్లో మరింత బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి సన్నాహాలు చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పార్టీ అని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ నాయకులు బీఆర్ఎస్‌లో చేరలేదు



ఊట్కూర్ : సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా పార్టీ వారు బీఆర్ఎస్ లో ఎవరూ చేరలేదని సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సలీమ్ గ్రామ కార్యదర్శి సిద్ధు , ఉపసర్పంచ్ పొర్ల నరసింహులు, గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలోని శ్రమిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిజ్వార్ గ్రామానికి చెందిన కొంతమంది సీపీఐ (ఎం ఎల్) ప్రజాపంథా పార్టీ నుంచి బీ ఆర్ ఎస్ లో చేరినట్లు బీఆర్ ఎస్ నాయకులు ప్రకటించడాన్ని ఖండించారు. గురువారం బిజ్వార్ గ్రామానికి చెందిన మైనార్టీలు మక్తల్ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి సమస్యలు విన్నవించుకునేందుకు వస్తే బీఆర్ఎస్ పార్టీ కండువాలు వేసి పార్టీలో చేరినట్లు చెప్పడం సమంజసమైనది కాదన్నారు. రాజకీయ స్వేచ్ఛ ఎవరికి నచ్చినవారు ఏ పార్టీలో అయినా చేరవచ్చు అన్నారు. కానీ ఏ సభ్యత్వం లేని ప్రజలను పార్టీలో చేరినట్లు చెప్పడం అంటే రాజకీయ దివాళ కోరుతనమే అవుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ బిజ్వార్ గ్రామ నాయకులు వారే తిరిగి కొత్తగా చేరుతున్నట్లు ప్రకటించుకుంటున్నారన్నారు. బిజ్వార్ గ్రామంలోని ప్రజాపంథా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఎవరూ కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరలేదన్నారు. అధికార పార్టీ బీఆర్ఎస్ ప్రజల సంక్షేమం కోసం నిస్పక్షపాతంగా వ్యవహరిస్తూ పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, కానీ కేవలం ప్రభుత్వ పథకాలు పార్టీలో కొద్దిమందికి ఇస్తామనడం, నిరంకుశ వైఖరిని తెలియజేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇంటినిర్మాణానికి మూడు లక్షలు మంజూరు చేయాలని, దళిత బంధు, బీసీ బంధు మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం అమలు చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు .

ఈ కాల్వ ఎవరికోసం..?

- పాత కాలువపై రెండు రాళ్ల మందం కట్టడాన్ని పరిశీలించిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



వనపర్తి : రాజీవ్ చౌక్ లో నిర్మిస్తున్న కాలువ నిర్మాణం ఎవరికోసం.. ఎందుకోసమని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రశ్నించారు. శుక్రవారం రాజీవ్ చౌక్ లోని పాత కాలువపై రెండు రాళ్ల మందం కట్టడాన్ని ఆయన పలువురు సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ అక్కడ అవసరం లేని కాలువను తీసివేసి పేదలకు డబ్బాలు వేసి ఇవ్వాలని, ఆ కాలువ పై ఈ మధ్యన కట్టిన నిర్మాణం లోపబుఇష్టంగా ఉందని, కట్టిన తర్వాత కనీసం మీరు కూడా పోయలేదని విమర్శించారు. రాజీవ్ చౌక్ లో 50, 60 సంవత్సరాల నుంచి ఉంటున్న చిరు వ్యాపారుల అడ్డాలను తొలగించి అక్కడ అవసరం లేని కాలువను నిర్మిస్తున్న క్రమంలో పరిశీలించడానికి వెళ్లడంతో పలువురు పలు రకాల విన్నపాలు వచ్చాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అక్కడ తీసివేసిన అడ్డాలలో ఉన్న వారికి డబ్బాలు వేసి ఇవ్వాలని, వారితో ఎలాంటి డబ్బులు తీసుకోకుండా మున్సిపాలిటీ ద్వారా రెంటల్ మాత్రమే తీసుకోవాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. కొందరు బ్రోకర్లు డబ్బులు తీసుకుని కొత్తవారికి ఇవ్వాలని ఆలోచనతో ఉన్నట్లు తెలిసిందని, అలా చేస్తే ఐక్యవేదిక వారి బండారం బయట పెడుతుందని, పేదవారి తో డబ్బులు తీసుకునేవారు బాగుపడరని అక్కడి చిరు వ్యాపారులు అనుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వెంటనే అక్కడ ఉన్నవారికి డబ్బాలు వేసి ఇవ్వాలని, వారి జీవనోపాధి కి ఇబ్బందులు కలగకుండా చూడాలని అభ్యర్థించారు. ఈ కాల్వ పరిశీలనలో సమాజ్వాది పార్టీ అధ్యక్షులు జానంపేట రాములు, ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, రమేష్, వేణు, అంజి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన..



ఆత్మకూర్ : అమరచింత పట్టణంలో సీపీ(ఐ)ఎం మండల పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీ(ఐ)ఎం పార్టీ మండల కార్యదర్శి గోపి, మండల నాయకులు వెంకటేష్, రమేష్ ,అజయ్ మాట్లాడుతూ ..బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అనేక రకాలుగా బారాలు మోపుతూ వచ్చిందని, ప్రధానంగా ప్రజలపై పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువులు ధరలు పెంచి పేదల నడ్డి విరిచారన్నారు. ఈ దేశంలో ఉన్నటువంటి పేద ,బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ధరలు అదుపులో పెట్టాలని , ఈ దేశంలో మత ఘర్షణలు అరికట్టాలని. సీపీ(ఐ)ఎం పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్, చంటి ,రవి ,వెంకటేష్ శంకర్ ,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి పోటీలు

ఊట్కూర్ : మండలంలోని అన్ని ప్రాథమికోన్నత . ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు 2023 - 24 విద్యా సంవత్సరానికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4 సోమవారం ఉదయం 9 గంటల నుంచి ఊట్కూరులో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించబడునని మండల విద్యాధికారి వెంకటయ్య ఆదేశాల మేరకు.. జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి గొడుగు నర్సిములు (పీ.డీ) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 14 సంవత్సరాల లోపు ,17 సంవత్సరాల లోపు విద్యార్థిని, విద్యార్థులకు విడివిడిగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు . మండలంలోని ఆయా పాఠశాలల పీఈటీలు తమ పాఠశాల విద్యార్థుల జట్లను 8179254453 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించి నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- పీఆర్టీయూ టీఎస్

మాగనూరు : మండల కేంద్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం పీ.ఆర్. టీ.యూ టీఎస్ మాగనూరు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ఐకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ వల్ల జరిగే అనర్థాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మాగనూరు మండల అధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, గౌరవ అధ్యక్షులు బలరాం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి,వెంకటయ్య, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, నాగేష్, జ్యోతి, మహేష్, సాయి బాబా, రామకృష్ణారెడ్డి, యాదయ్య, రామకృష్ణలు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఐకి పీఆర్‌టీయూటీఎస్ మాగనూర్ శాఖ తరపున వినతిపత్రం సమర్పించారు.



మాగనూరులో..



నారాయణపేటటౌన్‌లో..

నల్ల బ్యాడ్జీలతో నిరసన..

నారాయణపేటటౌన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని శుక్రవారం తెలుగు, హిందీ భాషా పండితుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నతి ట్రెనింగ్ కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలతో హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాష పండితులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వందల మంది సీపీఎస్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపినట్లు తెలిపారు. సీపీఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ రాకుండా పోతుందని, దీంతో పదవీ విరమణ తర్వాత కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూపీపీ టీఎస్ జిల్లా అధ్యక్షులు రుద్రసముద్రం రాములు, ఎస్ఎల్ టీపీ టీఎస్ (స్లాట) జిల్లా అధ్యక్షులు ఎల్. యశ్వంత్, దోరేపల్లి శ్రీనివాసులు, వీరేందర్ గౌడ్, మిస్కిన్ శ్రీనివాస రావు, స్వామి, సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ విద్రోహ దినం ..

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా శుక్రవారం పీఆర్టీయూ టీఎస్ అధ్వర్యంలో నారాయణ పేట జిల్లా కేంద్రంలోని వివిధ ఉన్నత పాఠశాలలు, ఉన్నతి శిక్షణ కేంద్రంలో ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పీ.నర్సింహా రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ అంతం పీఆర్టీయూ టీఎస్ తోనే సాధ్యం అని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ వచ్చేంత వరకు సంఘం పక్షాన పోరాడుతూనే ఉంటా మన్నారు. సీపీఎస్ ఉపాధ్యాయుల జీవితాలను షేర్ మార్కెట్లో పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ సీపీఎస్ విధానంతో ఉపాధ్యా యులకు ఒక శాతం కూడా లాభం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పీ.నర్సింహా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్ధన్ రెడ్డి, నారాయణపేట మండల అధ్యక్షులు ఎం. రఘువీర్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, రాష్ట్ర బాధ్యులు నారాయణ రెడ్డి, జహీరోద్దీన్ ,నరేష్, శ్రీనివాస్, విజయ్ కుమార్, ధర్మరాజు, రాములు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

ఓపీఎస్‌ను అమలు చేయాలి..

ఊట్కూర్ : సీపీఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను అమలు చేయాలని తపస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని అన్నీ ఉన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాలల్లో సీపీఎస్ విద్రోహ దినం సందర్భంగా తపస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఊట్కూర్ మండల గౌరవ అధ్యక్షులు రాంచంద్రయ్య , జిల్లా సమన్వయ కర్త నర్సింగప్ప, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణలు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అనేది ఉద్యోగుల పాలిట శాపంలా మారిందని పేర్కొన్నారు, 30 సంవత్సరాలు ఉద్యోగులు ప్రభుత్వానికి సేవ చేసి రిటైర్మెంట్ అయ్యాక వృద్ధాప్య దశలో సీపీఎస్ విధానంతో రోడ్డున పడే దుస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్య కాలంలో ఛత్తీస్ ఘడ్, జార?ండ్, రాజస్థాన్,పంజాబ్, రాష్ట్రాలలో సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేస్తున్నామని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం గా చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం కూడా సీపీఎస్ ను రద్దుచేసి ఓపీఎస్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అన్నారు . ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు వెంకట్రాములు, అంబర్ నాథ్, లక్ష్మణ్ , బాలమురళి, రామకృష్ణ , భాస్కర్, శ్రీధర్, విజయలక్ష్మీ, ధనుంజయ, వెంకటేష్ , గోపాల్ , కిరణ్, మోహన్ రావు, బన్నేష్, సుజాత , శ్రీనివాస్, పృథ్వీరాజ్ , శిరీష, కృష్ణ, సుజితకుమారి , నరేష్, అనిత , మంజుల, నర్సిములు, అలివేలు, రమేష్, స్రవంతి, వసుంధర, ఆదామ్, శేఖర్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాయబ్ తహసీల్దార్‌కు వినతి..

నూతన పింఛన్ విధానాన్ని అంతం చేసి పాత పెన్షన్‌ను సాధించుకుందామని పీఆర్టీయూ నాయకులు అన్నారు. పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కే .శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో నల్ల బడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అలాగే ఉపాధ్యాయ, ఉద్యోగుల నిరసన ప్రభుత్వానికి తెలిసేలా భోజన విరామ సమయంలో స్థానిక నాయబ్ తహసీల్దార్ తిరుపతయ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగి అందించిన సేవలకు పదవీ విరమణ తర్వాత గౌరవ ప్రధానమైన జీవనం గడుపుటకు వారు పొందే హక్కే. ఓ పీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు సంగటితం గా ఉండి మన న్యాయమైన హక్కు ను సదించుకొని ఉద్యోగ విరమణ అనంతరం గౌరవ ప్రధానమైన జీవితం గడుపుదాం అన్నారు. ఉద్యోగులు సంగటితంతో 5 రాష్ట్రాలలో సీపీఎస్ రద్దు చేసి ఓ పీ ఎస్ సాధించుకున్నారని, మనం కూడా త్వరలోనే పొందుతామనే ఆశావాద దృక్పథంతో ముందుకు వెళ్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, సురేష్ గాయత్రి, గోవర్దన్, వెంకటప్ప, ఆనంద్, ఫజల్, సలాం, అంజనేయులు, ఫెరోజ్, శ్రీనివాస్, చంద్రకళ, శశిరేఖ, అనిత, లియాఖత్ తదితులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

అనుమతి లేని ర్యాలీలు, సమావేశాలు రద్దు

- ఎస్పీ ఎన్.వెంకటేశ్వరు



నారాయణపేటటౌన్ : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని సెప్టెంబర్ 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు అ న్నారు. పోలీసు అధికారుల అను మతి లేకుండా జిల్లా ప్రజలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలి పారు. ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చ రించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పో లీసు వారికి సహకరించాలని కోరారు.

మహాధర్నకు తరలిన నాయకులు

నారాయణపేటటౌన్ : ఇందిరా పార్కు దగ్గర శుక్రవారం జరుగుతున్న మహాధర్నాకు యూఎస్‌పీసీ నాయకులు తరలివెళ్లారు.. సీపీఎస్ అంతం ఓపీఎస్, ఐఆర్, పీఆర్సీ సాధన లక్ష్యంగా ఇన్కమ్ టాక్స్ మినాయింపు పెంపు తదితర డిమాండ్లతో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న మహా ధర్నాకు నారాయణపేట జిల్లా కేంద్రం నుంచి యూఎస్‌పీసీ నాయకులు బాలాజీ, రెడ్డప్ప దశరథ్ ,గజలప్పలు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పాలిటీ శాపంగా పరిణమించిన కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జూన్ 30 నాటికి తెలంగాణ మొదటి పీఆర్సీ గడువు ముగిసినందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక నష్టం కలగకుండా జూలై ఒకటి తారీకు నుంచి అయ్యార్ని అమలు చేయాలని , తక్షణమే పీఆర్సీని నియమించాలని, ప్రమోషన్లకు షెడ్యూల్ ని విడుదల చేయాలని, బదిలీలను నిర్వహించి ప్రమోషన్ల ద్వారా ఖాళీలు ఏర్పడిన స్థానంలో పూర్తిస్థాయిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి విద్యార్థుల నాణ్యమైన విద్యకు సహకరించాలని కోరారు.

చిట్టెం నర్సిరెడ్డి కాలనీవాసులపై .. పోలీసుల దాడి



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం వల్లంపల్లి శివారులో గల 48/2 సర్వే నంబర్ లోగల ప్లాట్ మీద హైకోర్టు ఆర్డర్ ఉన్న అవి ఏమి పట్టించుకోకుండా పోలీస్ బలగాలతో అక్కడ గుడిసెలు నిర్మించుకుంటున్న చిట్టెం నర్సిరెడ్డి కాలనీవాసులపై పోలీసు బలగాలతో దాడి చేశారు. లబ్ధిదారులకు మద్దతుగా సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, మండల కార్యదర్శి నరసింహ, పట్టణ సెక్రటరీ కెంచే నారాయణ, సలీంలతో పాటు ఆ ప్లాట్ల లబ్ధిదారులను అరెస్టు చేసి ఉట్కూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ బలగాలతో పేదలకు ఇచ్చిన భూములను లాక్కోవాలని చూస్తున్న నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి వైఖరికి అక్కడున్న లబ్ధిదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఓటుహక్కుపై అవగాహన కల్పించండి

- తహసీల్దార్ అబ్రహాం లింకన్

మదనాపురం : ఓటు హక్కు విధానంపై అవగాహన కల్పించాలని తహసీల్దార్ అబ్రహాం లింకన్ తెలిపారు. శుక్రవారం మదనాపురం మండల కేంద్రం గురుకుల కళాశాలలోని విద్యార్థులతో సమావేశమై ఓటు నమోదు ప్రక్రియపై వివరించారు. 18 సంవత్సరాలు నిండిన వారు తప్పక ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇండ్ల దగ్గరున్న తల్లితండ్రులకు, చుట్టు పక్కల ప్రజలకు అవగాహన కల్పించి ఓటును వినియోగించే వివరాలపై వెల్లడించాలన్నారు. ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. ఓటు అనే ఆయుధాన్ని ఎలాంటి ప్రలోబాలకు తలోగ్గకుండా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డీసీఓ, గురుకుల ప్రిన్సిపాల్ జీ.ఎస్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది మాధవ్ నాయుడు, రాజేష్, గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

